క్లుప్తంగా

శ్రీ మండెం లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

చిన్నమండెం : మండలంలోని దేవగుడిపల్లె గ్రామం జల్లావాండ్లపల్లె గ్రామంలో వెలిసి యున్న శ్రీ మండెం లక్ష్మీనరసింహస్వామి ఆల యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. శనివారం స్వామివారిని పుష్పా లతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

అఘోరలింగేశ్వరుడికి మాసశివరాత్రి పూజలు

రాయచోటిటౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో వెల సిన శ్రీ అఘోర లింగేశ్వరుడికి మాసశివరాత్రి పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పోలం రెడ్డి విజయ, ఈవో డివిరమణారెడ్డి, ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషే కాలు జరిపారు. భక్తులకు తీర్థప్రసాదాలు అం దజేశారు. పూజల్లో స్థానిక భక్తులతో పాటు కన్నడ భక్తులు పాల్గొన్నారు.

మాదిగలపై దాడులను అరికట్టండి



జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్‌ను కలసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

రాయచోటిటౌన్ : జిల్లాలో అక్కడక్కడా మాది గలపై దాడులు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బండకింద మనోహర్ జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్‌కు విన్నవించారు. శనివారం కలెక్ట ర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. దీనిపై కలెక్టర్ స్పందించి సమస్యలను పరిష్కరిం చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్‌ను కలసిన వారిలో జిల్లా గౌరవాధ్యక్షుడు వంగిమళ్ల రమణ మాదిగ, ఎం ఈఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గుంటిమ డుగు ఆనంద్ మాదిగ, సీవీ రమణ మాదిగ, ఆంజనేయులు మాదిగ, గడ్డం మహదేవ మాదిగ, రాయచోటి రామాంజులు మాదిగ, బాలిపోగు దొరబాబు మాదిగ పాల్గొన్నారు.

ఏఐటీఎస్‌లో ముగిసిన వర్క్‌షాప్



జ్ఞాపిక అందిస్తున్న చొప్పా ఎల్లారెడ్డి

రాజంపేట : ఏఐటీఎస్‌లో సీఎస్ఈ, ఏడీఎస్, ఏఐఎంఎల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆర్టిఫిషియల్ వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ముగింపు సభకు ఏఐటీ ఎస్ వైస్ చైర్మన్ చొప్పాఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణ పాల్గొని ప్రసంగించారు. వర్క్‌షాప్ వల్ల విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెల కితీయవచ్చునన్నారు. వర్క్‌షాప్‌లో 196 మంది విద్యార్థులు పాల్గొని మూడు అంశాలు గురించి సుమారు 24 రకాలు యాప్‌లను అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో సీఎస్ఈ హెచ్‌వోడి డా.ఎం.పద్మలలిత , ఏడీఎ స్‌హెచ్ ఓడీ డా.పణీంద్రకుమార్, ఏఐఎంఎల్ హెచ్‌వోడీ డా.టీ.హరికృష్ణ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

రామాపురం : గ్రామ సచివాలయం పరిధిలోని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని గ్రా మాల సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ హైద ర్‌వల్లి సూచించారు. శనివారం ఎంపీడీఓ సభా భవనంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై గ్రామ సచివాలయం సిబ్బందికి శిక్షణా కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఈ నెల 24 నుంచి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సమ స్యలను వలంటీర్లు గ్రామ సచివాయలయ అధికారుల దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తార న్నారు. సమావేశంలో తహసీల్దార్ అరవింద్, కిషోర్, ఈఓపీఆర్‌డీ ఉషారాణి, ఆర్ఐ రవికు మార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల



హమ్ సబ్ జగన్‌కే సాథ్ కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ జకియాఖానం

రాయచోటిటౌన్ : హమ్‌సబ్ జగన్‌కే సాథ్ కర పత్రాలను ఎమ్మెల్సీ, శాసన సభ డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం విడుదల చేశారు. శని వారం ఆమెను అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కరీముల్లా మర్యాద పూర్వకంగా కలి శారు. అనంతరం ఆమె చేతుల మీదుగా కరప త్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో మైనార్టీలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతోందని చెప్పారు. హజ్ యాత్రికులకు అదనపు భారం పడకుండా అండగా నిలవడం, ఉర్దూ బాషను ద్వితీయ బాషగా గుర్తించడం, మైనార్టీలకు సబ్ ప్లాన్, రాజకీయ పదవులు ఇస్తూ సహకరి స్తున్నారని చెప్పారు.

విద్యకు సీఎం జగన్ పెద్దపీట



రాజంపేట టౌన్: జగనన్న ఆణిముత్యాలు అందుకున్న విద్యార్థినులు

రాజంపేట టౌన్ : విద్యకు సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి పెద్దపీట వేశారని, పేద పిల్లలు సైతం పెద్దచ దువులు చదవాలన్నదే ముఖ్యమంత్రి ఆశమ యమని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరె క్టర్ గడికోట గుల్జార్‌బాషా పేర్కొన్నారు. స్థానిక ఉర్దూ హైస్కూల్‌లో శనివారం జగనన్న ఆణిము త్యాల బహూకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.గు ల్జార్‌బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సుమియా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత ఏడాది టెన్త్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన నగదు ప్రోత్సాహకాన్ని, మెడల్స్, ప్రసంసా పత్రాన్ని అందచేశారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రోత్స హకాలు విద్యార్థులు చదువులో మరింత ప్రతిభ చాటేందుకు దోహదపడతాయని తెలిపారు. టెన్త్‌లో స్కూల్‌టాపర్‌గా నిలిచిన ఎస్.కరీమూన్ రూ.3 వేలు, రెండో టాపర్‌గా నిలిచిన ఆర్షియా రూ.2వేలు, మూడో టాపర్‌గా నిలిచిన సుంకేసుల ఉమేర వెయ్యి రూపాయిల నగదు, మెడల్, ప్రసంశాపత్రం అందుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కో–ఆ ప్టెడ్ మెంబర్ సయ్యద్ ఇనాయతుల్లా, వైఎస్సార్ సీపీ ముస్లీం మైనార్టీ విభాగం నాయకుడు అబ్దుల్ మునాఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

చిన్నమండెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారని చిన్నమండెం ఎం పీపీ సుధామాధురి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, ఇంటర్మీడియట్, ఉర్దూ హైస్కూల్, బాలుర ఉన్నత పాఠశాలల్లో జగ నన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థు లకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, ఉర్దూ స్కూల్ హెడ్ టీచర్ పద్మజ, బాలుర ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయులు, బోనమల ఎంపీటీసీ వెంకటప్పనా యుడు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి

సంబేపల్లె : విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, అప్పుడే ప్రతిభకు గుర్తిం పు లభిస్తుందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయ కుడు, దేవపట్ల సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.శనివారం మండలంలోని దేవపట్ల గ్రామం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు జగనన్న ఆణిముత్యాల ద్వారా నగదును అం దజేశారు. సంబేపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్‌లు ఆయా పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల నగదును అందజేశారు.

విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం

చిట్వేలి : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రధానోపాధ్యాయులు రామ చంద్రారెడ్డి అన్నారు. పదోతరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేం దుకు శనివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జగనన్న ఆణిము త్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రథమ స్థానం సాధించిన ఏ స్పందన (575), కే లహరి (563), ధీరజ్ కుమార్ (562)లకు వరుసగా రూ.3 వేలు, రూ.2 వేలు, వెయ్యి రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు, మెడల్స్, ప్రశం సా పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ఎం పీపీ చంద్ర, సర్పంచ్ బాలనరసింహులు, ఎంఈఓ మహేశ్వరరావు, ఉపాధ్యాయులు ప్రసాద్, దుగ్గరా జు, విశ్వనాథం, శ్రీనివాసులు, పాఠశాల కమిటీ చైర్మన్ రెడ్డమ్మ, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలకు సత్కారం

లక్కిరెడ్డిపల్లి : జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన విద్యార్థులకు శనివారం నగదు అందజేశారు. ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, బాలికల పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీరాజ్యం, ప్రధా నోపాధ్యాయులు జగన్‌మోహినీ దేవి, కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఉమాదేవి విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని సాయి సుజిత, శ్రీనివాసులు, ఆది శంకర్, బాలికల పాఠశాలలో సుప్రియ, ఝాన్సీ రూపాన కస్తూర్బా గురుకుల పాఠశాల శ్రేయ, మహే శ్వరీ, శ్రుతిలకు నగదు మెమెంటోలు అందజేశారు.

రామాపురం : 2023 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ సరోజమ్మ, మాజీ సర్పంచ్ సుబ్బ య్యలు నగదును అందజేశారు. శనివారం మండ లంలోని గోపగుడిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రథమ బహుమతి వలస రేవతి(452)కి రూ3వేలు, ద్వితీయ బహుమతి సి.సంతోష్(375)కు రూ2వేలు, తృతీయ బహుమతి ఏ.చంటి(389)కి వెయ్యి రూపా యలు నగదు అందించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇలియాస్, ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, మల్లయ్య, బలరాం, వెంకటర మణ, గ్రామ సర్పంచ్ వెంకటరమణ, పాఠశాల చైర్మన్ రామ్మోహన్, చెంచయ్య, విద్యార్థుల తల్లిదం డ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిట్వేలి: జగనన్న ఆణిముత్యాలతో నాయకులు, ఉపాధ్యాయులు



చిన్నమండెం: విద్యార్థికి ప్రశంసాపత్రం ఇస్తున్న ఎంపీపీ



సంబేపల్లె: విద్యార్థినికి నగదు అందిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె: విద్యార్థిని సత్కరిస్తున్న అతిథులు

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

రాజంపేట రూరల్ : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి మండల పరిధిలోని ఆకేపాటి ఎస్టేట్‌లో శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చిట్వేలి మండలం చిల్లావాండ్లపల్లి గ్రామానికి గంగులయ్య అనారోగ్యం తో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఆ యన ఆర్థిక పరిస్థితి గురించి స్థానిక నాయకుడు లక్ష్మీ ప్రసాద్ జెడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన తక్షణమే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ త్వరతగతిన మంజూరు అయ్యేలా కృషి చేశారు. గంగులయ్యకు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.3 లక్షల చెక్‌ను గంగు లయ్య సతీమణి కృష్ణమ్మకు అందజేశారు. కార్యక్ర మంలో నరసింహ, మధు, కృష్ణ, శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.



కృష్ణమ్మకు చెక్కును అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి

విలేజ్‌హెల్త్ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నందలూరు(రాజంపేట) : రాష్ట్ర ప్రభుత్వం పేదరో గుల వద్దకే వెళ్లి వైద్యం అందించేలా తీసుకొచ్చిన విలేజ్‌హెల్త్ క్లినిక్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని డీఎం హెచ్‌వో డా.కొండయ్య పిలుపు నిచ్చారు. మేజర్ పంచాయతీ కేంద్రమైన నాగిరెడ్డి పల్లెలో శనివారం నిర్వహించిన విలేజ్‌హెల్త్‌క్లినిక్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లా డుతూ ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. మందుల కొరత లేకుం డా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 104 వాహనం ద్వారా అందుతున్న సేవలపై ప్రత్యేక దృ ష్టి సారించినట్లు చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కోసం నిరంతరం చేపట్టిన కార్యక్రమాల తీరుతెన్నులపై దృష్టి సారించామ న్నారు. గ్రామాల్లో ఏఎన్ఎంలు పనితీరు మెరుగుప రుచుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, సీహెచ్‌వో నారాయణ, ఆఫ్తాలిస్టు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ, 104 సిబ్బంది, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



నాగిరెడ్డిపల్లెలో విలేజ్‌హెల్త్ క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న డీఎం హెచ్‌వో డా.కొండయ్య

వాటర్‌షెడ్‌లతో గ్రామాల అభివృద్ధి

గాలివీడు : వాటర్‌షెడ్లతో గ్రామాలు అభివృద్ధి చెం దుతాయని ఎంపీపీ జల్లా పద్మావతమ్మ పేర్కొ న్నారు. శనివారం గుండ్లచెరువు వాటర్ షెడ్ పరి ధిలో గ్రామ సర్పంచ్ ఇందుకూరి ఉమా ప్రభాకర్, వాటర్‌షెడ్ చైర్మన్ బండి బసిరెడ్డిలతో కలిసి రైతు లకు సబ్సిడీ నీటి పైపులను పంపిణీ చేశారు. అనం తరం మాట్లాడుతూ రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాం త్‌రెడ్డి సహకారంతో గుండ్లచెరువు, గోపనపల్లె, సీసీ పల్లె గ్రామాల్లో వాటర్‌షెడ్ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. రైతులకు ఉపయోగపడే పనిముట్లు కూడా మంజూరయ్యాయని, వాటిని అందించినట్లు చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో జగనన్న పాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో వాటర్‌షెడ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



రైతుకు పైపును పంపిణీ చేస్తున్న ఎంపీపీ జల్లా పద్మావతమ్మ

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

పుల్లంపేట : బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాల బావికాడపల్లి ప్రధానోపాధ్యాయుడు సాంబశి వరావు పేర్కొన్నారు. పంచాయతీ సెక్రటరీ గంగా ధర్, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ బేబీరాణీలు శనివారం అడ్మిసన్స్ డ్రైవ్‌క్రింద మండల పరిధిలోని బావికాడపల్లి, వైఎస్సార్ ఎస్టీకాలనీలోని ఇండ్ల డేవిడ్, చల్లా ఆసిరి అనే ఇద్దరు పిల్లలను ప్రాథమిక పాఠశాలలో ఒకటోతరగతిలో చేర్పించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా ర్థుల సౌకర్యార్థం మధ్యాహ్నభోజనం, స్కూల్ బ్యాక్, పాఠ్యపుస్తకాలు, షూస్, స్నాక్స్, బెల్టులు తదితర విద్యాసామాగ్రి అందజేస్తోందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనం తరం పంచాయతీ సెక్రటరీ గంగాధర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు లేని పిల్లలకు వీలైనంత త్వరగా ఆధార్ కార్డులు రావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



పిల్లలను బడిలో చేర్పిస్తున్న ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రావు, సాంబశివరావు

శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం సభ్యులుగా చేరండి

సిద్దవటం : శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జనవి జ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలని ఎంఈఓ శం కరయ్య తెలిపారు. శనివారం మండలంలోని ఏపీ ఎస్పీ 11వ బెటాలియన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక నాయకులతో కలిసి గోడ పత్రికలను విడుదల చేశారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి సమీర్‌బాషా మాట్లాడుతూ సామాజిక అంశాల విశ్లేషణ, అధ్యయనాల శాస్త్రీయ, హేతువాద దృక్పథంతో చేసే ఆలోచనను ప్రజానీ కంలో ప్రోదీ చేయాలన్న ఆశయంతో పనిచేసే ప్రజా సైన్స్ ఉద్యమ సంస్థ జనవిజ్ఞాన వేదిక అని తెలి పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, షేక్ సిరాజుల్ల, సమీర్ బాష, రాజమ్మ, పరమేశ్వరి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

పెనగలూరు : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తహసీల్దార్ శ్రీధర్‌రావు అన్నారు. శనివారం పెనగలూరులో మండలస్థాయి అధికారు లతో ఎంపీడీఓ వరప్రసాద్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సురక్ష కార్యక్రమాన్ని ఈనెల 23వ తేదీ నుంచి గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. పలు అంశాలపై సమావేశంలో చర్చించారు.

సౌమ్యనాథుని బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

నందలూరు(రాజంపేట) : తిరుమల తిరుపతి దేవస్థానం విలీనం చేసుకున్న అనంతరం తొలిసా రిగా నందలూరు సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవా లను నిర్వహిస్తోంది. ఈనెల 27 నుంచి వచ్చే నెల 7వ తేదీదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల నిర్వ హణపై వివిధ ప్రభుత్వశాఖలతో శనివారం కో–ఆ ర్డినేషన్ మీటింగ్‌ను ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, డిప్యూటీ ఈవో నటేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఇందులో డీఎస్పీ చైతన్య, డీఎంఅండ్ హెచ్‌వో కొండయ్య, సౌమ్యనాథాలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, రాజంపేట రూరల్ సీఐ పుల్లయ్య, స్థానిక సర్పంచి మోడపోతుల సుభాషిణి, టెంపుల్ ఇన్‌స్పెక్టరు దిలీప్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నాగేశ్వర రావు, డీఎల్‌పీవో హరిప్రసాద్, రాజంపేట ఫైరాఫీ సర్ నబుసుభాన్, ఆర్టీసీ డిపో మేనేజరు రమ ణయ్య, తహసీల్దారు వైఎస్ సత్యానందంలు ప్రసం గించారు. అంతకముందు టీటీడీ బ్రహ్మోత్సవ పోస్టర్లను, కరపత్రాలను ఎంపీపీ మేడావిజయభా స్కర్‌రెడ్డి, డీఎస్పీ చైతన్య, డిప్యూటీఈవో నటేష్‌బా బులు విడుదల చేశారు. బ్రహ్మోత్సవాలపై విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. స్వామివారి కల్యా ణానికి ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే మేడా మల్లికా ర్జునరెడ్డి ముత్యాలతలంబ్రాలు తీసుకువస్తున్నారు. అలాగే ఆరోజున భక్తులకు అన్నప్రసాదాలను ఎంఆ ర్‌కెఆర్ సంస్థ ఆధ్వర్యంలో అందజేస్తారు. కార్యక్ర మంలో జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి అమీర్, వైఎస్సా ర్‌సీపీ నాయకులు పెనుబాలనాగసుబ్బయ్య, తుమ్మల శ్రీధర్‌గౌడ్, కాకిచంద్రతోపాటు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అందరూ ధర్మాన్ని ఆచరించాలి

రామాపురం : ధర్మాన్ని ఆచరించే ఉద్దేశం అందరికీ ఉండాలని విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు అన్నారు. శనివారం మం డల కేంద్రంలోని హరిహరాలయంలో రామాపురం , గాలివీడు, లక్కిరెడ్డిపల్లె మండలాల వీహెచ్‌పీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలగాలన్నారు. దేశవ్యాప్తంగా ఆల యాల రక్షణ, గోరక్షణ కోసం, హిందూ మహిళల రక్షణ కోసం అహర్నిశలు వీహెచ్‌పీ పోరాడుతోం దన్నారు. కార్యక్రమంలో గోరక్షణ ప్రముఖ శ్రీనివా స్‌నాయుడు, జిల్లా బజరంగల్, సురక్ష ప్రముఖ వీరారెడ్డి, లక్కిరెడ్డిపల్లె ప్రముఖ ఆంజనేయరెడ్డి, దామోదర్‌నాయుడు, అన్నమయ్య జిల్లా ఉపాధ్య క్షుడు ఆంజనేయరెడ్డి, సహకార దర్శిరాజు, కార్య దర్శులు భాస్కర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ధర్మ య్య, గోవిందస్వామి, తదితరులు పాల్గొన్నారు.

గుట్టపల్లెలో గ్రామ సభ

సంబేపల్లె : మండల పరిధి గుట్టపల్లె పంచాయితీ అంకిరెడ్డిగారిపల్లెలో వెలుగు ఏపీఎం సంజీవరాజు ఆధ్వర్యంలో శనివారం గ్రామ సభను నిర్వహిం చారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ చిదంబ ర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహి ళల అభివృద్ధికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. గ్రామంలోని సంఘాలకు సం బంధించి వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పిం చారు. సంఘాల లావాదేవీలపై చర్చించినట్లు తెలిపారు.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయచోటి అర్బన్ : ప్రమాదవశాత్తు కుటుంబ యజమాని మరణించి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి శని వారం పట్టణానికి చెం దిన జిన్నాసేవాసంస్థ ఆర్థిక సహాయమం దించి ఆదుకుంది. వివరాలు..రామాపురం మండలం నీలకంఠరావు పేటకు చెందిన పఠాన్ ఖలీద్ ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. ఇతనికి భార్య, ఐదుగురు చిన్నపిల్లలు ఉన్నారు. కుటుంబ యజమాని మృతితో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు జిన్నాసేవాసంస్థకు తెలి పారు. స్పందించిన జిన్నాసేవాసంస్థ యజమానికి జిన్నా షరీఫ్ నీలకంఠరా వుపేటకు చేరుకుని సర్పంచ్ అయూబ్‌ఖాన్, వైస్‌సర్పంచ్ మహబూబ్‌బాష, మాజీ సర్పంచ్ జాకీర్ హుస్సేన్, జాఫర్ తదితరులతో కలసి ఖలీద్ కుటుం బాన్ని పరామర్శించారు. రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.



సర్పంచ్, గ్రామస్తు లతో కలసి ఖలీద్ కుటుంబానికి ఆర్థిక సహాయమందిస్తున్న జిన్నాసేవాసంస్థ సభ్యులు

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

రాయచోటి అర్బన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ సచివాలయ కార్యదర్శు లకు సూచించారు. శనివారం ఆయన మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్‌తో కలసి పట్టణంలోని కొత్త పేట, తొగటవీధి, వెంకటేశ్వరవీధి,తొగటవీధి సచి వాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాల యంలోని రికార్డులను పరిశీలించారు.విధి నిర్వహ ణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కార్యదర్శు లకు సలహాలు, సూచనలు ఇచ్చారు. జగనన్న కాల నీల్లో ఇళ్ల నిర్మాణానానికి లబ్దిదారులకు సహాయ, సహకారాలు అందించాలన్నారు. విధినిర్వహణలో అలసత్వాన్ని సహించబోమంటూ ఆయన కార్యద ర్శులను హెచ్చరించారు. సచివాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంతో పాటు సంబంధిత అర్జీదారు డికి సమాచారం అందించాలని సూచించారు. కార్య క్రమంలో వారి వెంట మున్సి పల్ ఆర్ఐ మల్లికార్జు నతోపాటు ఆయా సచివాలయాల కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.



సచివాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జేసీ ఫర్మాన్ అహమ్మద్

మామిడిలో కొమ్మల కత్తిరింపుతో అధిక దిగుబడులు

లక్కిరెడ్డిపల్లి : ముదురు మామిడిలో కొమ్మల కత్తిరిం పులు చేపడితే పంట దిగుబడి పెరిగే అవకాశం ఉం టుందని లక్కిరెడ్డిపల్లి ఉద్యానశాఖ అధికారిణి టి నాగమణి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మద్దిరేవుల, కస్తూరాజుగారిపల్లి గ్రామాల రైతులకు మామిడి పంటలో కాయలు కోత, తర్వాత ఆచరిం చాల్సిన సస్యరక్షణ, సమగ్ర యాజమాన్య పద్ద తులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడిలో కాయలు కోసినప్పటి నుంచి తగిన జాగ్రత్తలు పాటిస్తే నాణ్యతతో కూడిన దిగుబడులు పొందొచ్చని రైతు లకు సూచించారు.

కాయలు కోసిన తరువాత 15–20 రోజులు చెట్టుకు విశ్రాంతి ఇచ్చి తర్వాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని చెప్పారు. కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన కొమ్మ భాగానికి, చెట్లు పూర్తిగా తడిసేలా 3 గ్రాములకాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమం లో రైతు భరోసా సిబ్బంది లావణ్య, పరిమళ, రైతులు పాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి

లక్కిరెడ్డిపల్లి : అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, మోడల్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్, సిబ్బంది కొరతను వెంటనే భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, సీపీఐ ఏరియా కార్యదర్శి సిద్దగాల శ్రీనివాసులు డిమాండ్ చేశారు.స్థానిక లక్కిరె డ్డిపల్లిలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశా లలో, మోడల్ కళాశాలలో అడ్మిషన్లను పొందుతున్నార ని, అయితే జిల్లా వ్యాప్తంగా అనేక ప్రభుత్వ కళా శాలల్లో లెక్చరర్స్ లేక విద్యార్థులు ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారని వారన్నారు.వెంటనే లెక్చరర్స్‌ను నియమించాలన్నారు.ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు, హర్షవర్ధన్, సాయికుమార్ రేణుకా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోటేశ్వరరావు

నూతన కమిటీ ఎన్నిక

ఏఐఎస్ఎఫ్ లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్ష, కార్య దర్శులుగా మధు, హర్షవర్ధన్‌లను ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, సీపీఐ ఏరియా కార్యదర్శి సిద్దిగాల శ్రీనివాసులు తెలిపారు. సహాయ కార్యదర్శులుగా రోషినీ, సాయి కుమార్, ఉపాధ్యక్షులుగా మణికంఠ, రేణుకలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

దమ్ముంటే నిజాయితీ నిరూపించుకో

రాజంపేట రూరల్ : తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్యనాయుడు దమ్ముం టే తన నిజాయితీని నిరూపించుకోవాలని వైఎస్సా ర్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పెంచలయ్య సవాల్ విసిరారు. స్థానిక మేడా భవ న్‌లో శనివారం వైఎస్సార్ సీపీ దళిత నాయకులు మన్యం జయరామయ్య, గుడిసే సుబ్బరాయుడు, కె.ప్రతాప్, కత్తి నరసింహులు, నగిరిపాటి బాబు, సొంబత్తిన శ్రీనివాసులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గన్నెసుబ్బనరసయ్యనాయుడు తాను ఒక్కసెంటు భూమి కూడా ఎవరిది తీసుకోలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మిట్టన హరి జనవాడలో మూడున్నర ఎకరాల భూమిని తీసు కున్నది మీకు సంబంధించిన వారు కాదా? అని ఆయన ప్రశ్నించారు. కొంతమంది దళితులను అడ్డుకుని తనపై ఆరోపణలు చేయించడం తగదని హెచ్చరించారు. నీ ఆక్రమణలపై బహిరంగా చర్చకు తాము సిద్దమని, సమయం, తేదీ మీరు చెపితే మీ అవినీతి బాగోతాలను ప్రజలకు తెలియచే స్తామన్నారు. భూకబ్జాదారుడివైన నీవు జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిని, ఎమ్మెల్యే మేడా మల్లి కార్జునరెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదన్నారు.